క్లుప్తంగా

గోదావరిలోకి వెళ్లవద్దు



పట్టిసీమలో మత్స్యకారులకు సూచనలు ఇస్తున్న పోలవరం ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్

పోలవరం రూరల్: గోదావరి వరద పెరుగుతున్న దృష్ట్యా నదిలోకి మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని పోలవరం ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ సూచించారు. పోలవరం మండలం పట్టిసీమలో మత్స్యకారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వరద ప్రవాహం ప్రమాదస్థాయిలో ఉన్నందున పోలవరం, గూటాల, పట్టిసీమ, తాళ్లపూడి ప్రాంతాల్లో నివశించే మత్స్యకారులు పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో చేపల వేటకు వెళ్లడం నిషిద్ధమన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

వృద్ధాశ్రమ నిర్వహణకు దాతలు సాయమందించాలి



కొయ్యలగూడెంలో వృద్ధాశ్రమంలో సమావేశమైన రోటరీ క్లబ్ సభ్యులు

కొయ్యలగూడెం: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమ నిర్వహణకు దాతలు సహాయ సహకారాలు అందించాలని క్లబ్బు అసిస్టెంట్ గవర్నర్ చోడిపిండి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం రోడ్డులోని లాయర్ కృష్ణ అవతారం మెమోరియల్ భవనంలో శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఒకరోజు భోజన వసతి సదుపాయం కల్పించారు. ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే వృద్ధులు దాదాపు 20 మందికి పైగా చేరారని, ఆశ్రమ నిర్వాహకులు మాజేటి అప్పలరాజు పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథశర్మ, గోలిశెట్టి వాసు, సభ్యులు దారం సత్తిరాజు, సిరివెళ్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేడు బయ్యనగూడెంలో 'గడపగడపకు'

కొయ్యలగూడెం: బయ్యనగూడెంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొయ్యలగూడెం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం రామానుజపురంలో మధ్యాహ్నం నుంచి నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు.

సబ్సిడీపై కంది పప్పు విక్రయం

జంగారెడ్డిగూడెం: స్థానిక ఆర్యవైశ్యకల్యాణ మండపంలో సబ్సిడీపై కందిపప్పు విక్రయాలు నిర్వహించినట్లు సీఎస్‌డీటీ వైవీ లక్ష్మీకుమారి తెలిపారు. ఇప్పటికే ఇక్కడ సబ్సిడీపై బియ్యం విక్రయ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కందిపప్పు కేజీ ధర రూ. 134 విక్రయిస్తున్నామన్నారు. సాధారణ రకం బియ్యం రూ. 34, మధ్య రకం రూ. 40, మంచి రకం రూ. 48 విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి

చింతలపూడి: రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడంపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి నాగకుమార్ సూచించారు. గణిజర్ల రైతుభరోసా కేంద్రం పరిధిలోని రైతులకు శుక్రవారం డా వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులకు మట్టి నమూనాల సేకరణ, విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. ఏఈఓ ఎం వెంకటేశ్వర్రావు, ఎం శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

వాసవీమాత ఆలయంలో అన్నప్రసాద వితరణ

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం వాసవీ మాత ఆలయంలో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం పట్టణానికి చెందిన యిమ్మడి రమేష్, లక్ష్మి దంపతులు వారి కుమారుడు బాలభాస్కర్, సాయిరుచిత దంపతుల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షుడు వందనపు వేంకటేశ్వరరావు పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు దూబగుంట్ల బాపిరాజు, కోశాధికారి గుళ్ళపూడి శ్రీనివాసరావు, 4వ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ, పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహంకాళి శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు, నాగసూరి వసంత్ కుమార్, మట్టే రామకృష్ణ, శీదరాల గంగాధర్, కొదుమూరి చంద్రశేఖర్, మద్దు వేంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యేశ్వర అన్నప్రసాద వితరణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష అమలు



టి.నరసాపురం: తిరుమలదేవిపేటలో వృద్ధుడికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



ద్వారకాతిరుమల: ఎం.నాగులపల్లిలో మహిళకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

టి.నరసాపురం: ప్రజలు కార్యాలయ చుట్టూ తిరిగే అవసరం లేకుండా అధికారులే ఇంటింటికీ వచ్చి అవసరమైన సేవలందించేలా చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని తిరుమలదేవిపేటలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఏ ఒక్క అర్హుడు పథకాలు అందకుండా మిగలకూడదని, జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని అన్నారు. వలంటీర్ల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా ఆరోపణలు తగవన్నారు. ఈ కార్యక్రమంలో 1000 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామంతపూడి బాలసూర్యనారాయణరాజు, ఎంపీపీ దారబోయని లక్ష్మీ వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ శ్రీనురాజు, వైఎస్సార్ సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, సహకార సంఘాల చైర్మన్ దాసరి రాంబాబు, దేవరపల్లి ముత్తయ్య, సర్పంచ్ గొల్లపల్లి సరోజిని, తోట రామారావు, దాకారపు సూరిబాబు, యర్రా గంగాధరరావు, చందనాల శ్రీనివాసరావు, అమరేసు చింతాలు, తమ్మిశెట్టి వెంకట రామారావు, వరికూటి రాంబాబు, ఆళ్ల బసవరాజు, కాసగాని సత్యనారాయణ, మహ్మద బాజీ, వంటిపల్లి వెంకటేశ్వరరావు, వంటిపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజలకు అండగా జగనన్న సురక్ష

ద్వారకాతిరుమల: అర్హులకు సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని ఎం.నాగులపల్లిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, సర్పంచ్ యంట్రపాటి సునీల్, వైఎస్ ఎంపీపీ ఓగిరాల చంద్ర తదితరులతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆ తరువాత పలువురు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను, రేషన్, కౌలు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. బొండాడ వెంకన్నబాబు, నల్లూరి వెంకన్నబాబు, నల్లూరి బాపనయ్య, తూంపాటి భీమేశ్వరరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బోయపాటి మోహనరావు, పడమటి ఏసు, యలమర్తి సీతారామయ్య, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, గుర్రాల లక్ష్మణ్, జేవీ కృష్ణారెడ్డి, బాలం వెంకటేశ్వరరావు, మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ పి.సతీష్, ఎంపీడీవో ఏవీ సుబ్బరాయన్ తదితరులున్నారు.

వింజరం గ్రామంలో..

పోలవరం రూరల్: పోలవరం మండలంలోని వింజరం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు అవసరమైన వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అందజేశారు. సర్పంచ్ కొక్కెర వెంకటలక్ష్మి, తహసీల్దార్ బి.సుమతి, ఎంపీడీవో జి.శ్రీను, మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, వైస్ ఎంపీపీ మిడియం సింగరాజు, వింజరం ఎంపీటీసీ కుంజం చిట్టెమ్మ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జైనవారిగూడెంలో జగనన్న సురక్ష

బుట్టాయగూడెం: జైనవారిగూడెంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తాతి సీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ కుక్కల వరలక్ష్మి, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అర్హులైన వారికి ఉచితంగా సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఏఓ బి. సుమలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏఈ అలీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజాసంక్షేమం

లింగపాలెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు అన్నారు. శుక్రవారం ములగలంపాడులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సాయిబాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్ జగనన్న సురక్ష పథకం ఆవశ్యతను వివరించారు. అర్హులకు ధ్రువపత్రాలను అందజేశారు. సర్పంచ్ ఇనుగంటి రాజేష్‌బాబు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, వైసీపీ నాయకులు, మండల ప్రత్యేకాధికారి ఏవీఆర్ గంగాధరబాబు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

చింతలపూడి: ప్రజాసమస్యల తక్షణ పరిష్కారానికి జగనన్న సురక్ష దోహద పడుతోందని మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తిమ్మిరెడ్డిపల్లి గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. అంతకు ముందు గ్రామంలో అధికారులు మొక్కలు నాటారు. సర్పంచ్ శ్యామ్ శేఖర్, మండల సచివాలయాల కన్వినర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపీటీసీ విద్యాసాగర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

కుక్కునూరు: జగనన్న సురక్ష కార్యక్రమం కుక్కునూరు సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైసీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, సర్పంచ్ రావు మీనాలు ఈ కార్యక్రమం ఆవశ్యతను వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు, సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కుకునూరు తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర, ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, సర్పంచ్ రావుమీనా, నాయకులు రావు వినోద్, మాదిరాజు వెంకన్నబాబు, మల్లెల్ల చంటినాయుడు, తూర్ల రాము, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో వినతి

కుక్కునూరు మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజా పంథా నాయకులు ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందజేశారు. ప్రజాపంథా జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ గతేడాది గోదావరి వరద బాధితులకు ముఖ్యమంత్రి ప్రకటించిన రూ. 10వేలు సహాయం హామీ అమలు కాలేదన్నారు. నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని అన్నారు. నిర్వాసితులకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించి ఆయా కుటుంబాలకు తెల్ల రేషన్‌కార్డులు తొలగించారని అన్నారు. నాయకులు కొండ ప్రసాద్, మాచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇలాంటి సేవలు గతంలో ఎప్పుడూ చూడలేదు



జంగారెడ్డిగూడెం రూరల్: నాపేరు పోకా రామాయమ్మ, జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామం. వృద్ధాప్యంలో ఉన్న నేను గతంలో పెన్షన్ తీసుకోవడానికి గతంలో కాళ్లు అరిగేలా నడుచుకుంటూ వెళ్లి కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తూ అవస్థలు ఎదుర్కొన్నాం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 1వ తేదీ ఉదయమే మా గ్రామ వలంటీర్ సహదేవుడు ఇంటి వద్దకే వచ్చి పింఛను అందిస్తున్నాడు. ఇలాంటి సేవలు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో నేను చూడలేదు. వలంటీర్లను విమర్శిస్తూ పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు చేయడం సరికాదు. నేను పెద్ద దానికి అయినప్పటికీ వలంటీర్లు అందిస్తున్న సేవలకు చేతిలెత్తి నమస్కరిస్తున్నాను. – పోకా రామాయమ్మ, పంగిడిగూడెం, పింఛను లబ్ధిదారు

నూకాలమ్మకు ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నూకాలమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ రాజాన సత్యనారాయణ, రామలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మవారి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ప్రసాద వితరణకు హైదరాబాద్ వాస్తవ్యులు బుద్దాల సతీష్, సేతుకుమారి దంపతులు రూ.10,116 విరాళంగా అందజేశారని తెలిపారు. దాత కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వంశీ కుమారరాజు, పోలుపర్తి రాము, కంచుమర్తి ప్రకాష్, అనిశెట్టి కృష్ణమోహన్ (పశువుల డాక్టర్), రొంగల పుల్లయ్య, వగ్వాల పవన్ సాయిమణికంఠ, గాలి నూకరాజు, మైరెడ్డి జగదీష్, చింతకాయల అచ్చిరాజు, గెద్దాడ శ్రీనివాస్, ఆలపాటి దుర్గా ప్రసాద్ (నాని), గొర్రెల వెంకట్రావు(తాడువాయి), ఆలయ మేనేజర్ చిటికెల రాంబాబు పాల్గొన్నారు.

గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకోవడం అదృష్టం

- ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా
- 'గడపగడపకు' ప్రారంభించి 175 రోజులు పూర్తి
- చింతలపూడిలో భారీ ర్యాలీ



చింతలపూడిలో కేక్‌కట్ చేసి సతీమణి ఝాన్సీరాణికి తినిపిస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

చింతలపూడి: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించి 175 రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం చింతలపూడి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా సతీమణి ఝాన్సీరాణి, పార్టీ మహిళా నేతలతో కలిసి ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. తీన్మార్ డప్పులతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా దివంగత నేత డా.వైఎస్ రాజశేఖర రెడ్డి, డా. బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫైర్ స్టేషన్ సెంటర్‌లో బహిరంగ సభలో ఎమ్మెల్యే ఎలీజా ప్రసంగిస్తూ రాష్ట్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతమవడంతో ప్రతిపక్షాలకు కడుపు మంట పెరిగిపోయి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి సాధించాలన్న పట్టుదలతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. ఛైల్డ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ వందనపు సాయిబాలపద్మ, జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, జంగారెడ్డిగూడెం పట్టణ కన్వీనర్ పీపీఎన్ చంద్రరావు, మండల అధ్యక్షుడు హరిబాబు, ముసునూరి వెంకటేశ్వర్రావు, సొసైటీ అధ్యక్షుడు ఎ సుబ్బారావు, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, అలవాల బాబు, సీహెచ్ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు తాండ్ర రామకృష్ణారావు, యడ్ల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా
- చింతలపూడిలో గడపగడపకు మన ప్రభుత్వం



చింతలపూడిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

చింతలపూడి: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. చింతలపూడి నగర పంచాయతీ బోయగూడెం సచివాలయ పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు గడపగడపకు కార్యక్రమం దోహదం చేస్తుందని తెలిపారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ పక్షాన ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ బోర్డు రీజనల్ ఛైర్మన్ వందనపు సాయిబాల పద్మ,రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ పండు జగదీష్, జిల్లా వైసీపీ కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, వైఎస్ ఎంపీపీ సాదరబోయిన వరలక్ష్మి, చీఫ్ విప్ కలకొండ రామారావు, పట్టణ వైసీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, గంధం చంటి, ఏఎంసీ డైరెక్టర్లు ఎం ఇమ్మానియేలు, బోడ బాల, ఎం దిలీప్, ఎస్ కాంతారావు, ఎస్ దుర్గారావు, రామరాజు నాయక్, యువరాజు, కె శివరామకృష్ణ, వెంపాకృష్ణ, జంగా రామచంద్రారెడ్డి, జగ్గవరపు శ్రీహరిరెడ్డి, వై కుమారి, బి వెంకటలక్ష్మి, ఏసుబాబు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు



పోలవరం: పట్టిసీమ వద్ద వరద పరిస్థితిని పరిశీలిస్తున్న తహసీల్దార్ బి.సుమతి



కుక్కునూరు: పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న డీపీవో టి.శ్రీనివాస విశ్వనాథ్

కుక్కునూరు : వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు పారిశుధ్య నిర్వహణ చర్యలు పటిష్టంగా చేపట్టినట్టు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు మండలాల పరిధిలో 22 గ్రామాలను వరద ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి స్థానికంగా ఎటువంటి సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. పారిశుధ్య నిర్వహణకు 199 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపర్చినట్టు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిమిత్తం అవసరమైన సామగ్రి, మందులను సిద్ధం చేసినట్టు చెప్పారు. పారిశుధ్య సమస్యలపై నేరుగా జిల్లా పంచాయతీ అధికారి సెల్: 9849903321 నంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే చర్యలు చేపడతానన్నారు. అధికారులు రాజవుల్లాహ్, సత్య పులి, జి మోహన్ తదితరులు ఉన్నారు.

వరద పరిస్థితిని పరిశీలించిన తహసీల్దార్

పోలవరం రూరల్: పోలవరం మండలంలో గోదావరి నదిని ఆనుకుని ఉన్న ఏటిగట్టు ప్రాంతాన్ని తహసీల్దార్ బి.సుమతి శుక్రవారం పరిశీలించారు. గోదావరి వరద పెరుగుతున్న దృష్ట్యా గట్టు పరిస్థితిని ఆమె పోలవరం, పట్టిసీమ, కొత్తపట్టిసీమ, గూటాలప్రాంతాల్లో సిబ్బందితో కలిసి పరిశీలించారు.

ఆకుమడుల్లోకి వరద నీరు

పోలవరం రూరల్: పోలవరం ప్రాంతంలో గోదావరికి వరద నీరు పోటెత్తింది. దీంతో ఆకుమడులు నీట మునిగాయి. గోదావరి వరద పెరుగుతుండటంతో కడెమ్మ స్లూయిజ్ గేట్లు వరద నీటితో మునిగిపోయాయి.

ఇంటింటి సర్వే

జంగారెడ్డిగూడెం: ఓటరు జాబితాలో పారదర్శకతను పెంపొందించేందుకు ఈ నెల 21 నుంచి నెల రోజుల పాటు ఓటరు నమోదు, జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమీషనర్ పి.భవానీప్రసాద్, తహసీల్దార్ కె.స్లీవజోజి తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో బీఎల్‌వోలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజుల పాటు సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను బూత్ లెవెల్ అధికారులు నిర్వహించాలని సూచించారు. దోషరహిత, పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు. బూత్ లెవల్ అధికారులు స్వీకరించిన వివరాలను ప్రతి మంగళవారం నియోజకవర్గస్థాయిలో, ప్రతి బుధవారం జిల్లాస్థాయిలో పరిశీలిస్తామన్నారు. అర్హులైన ఓటు పోయిందని ఏ ఒక్కరూ ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 21 నుంచి ఆగస్టు 21వరకు బీఎల్‌ఓలు ఇంటింటికీ ధ్రువీకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. సర్వే ఖచ్చితంగా చేయాలని, తప్పులు చేస్తే ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పాలన

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని వేగవరంలో రెండు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొదమ జ్యోతి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తోందన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి, మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం జగన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కాబత్తుల నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, సొసైటీ చైర్మన్ రాఘవరాజు ఆదివిష్ణు, ఎంపీటీసీలు పోతన శ్రీనివాసరావు, కుక్కల సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు నులకాని సూర్యచంద్రరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థశారధి, నులకాని వీరాస్వామి నాయుడు, జెట్టి దుర్గమ్మ పాల్గొన్నారు.

ప్రజలందరికీ అందుబాటులో జీసీసీ సేవలు

బుట్టాయగూడెం: జీసీసీ సేవలను ప్రజలందరికీ అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర జీసీసీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్. స్వాతి రాణి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆమె శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కేఆర్‌పురం జీసీసీ కార్యాలయం, బుట్టాయగూడెంలోని సంత మార్కెట్ వద్ద ఉన్న గోడౌన్‌ను పరిశీలించారు. జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం సమీపంలో ఏర్పాటు చేయనున్న జీసీసీ పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలించారు. పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించి కేఆర్‌పురం జీసీసీ ద్వారా గిరిజనులకు అందిస్తున్న సేవలను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నానని అన్నారు. జీసీసీ ఉత్పత్తుల కొనుగోళ్లు, సూపర్ మార్కెట్, పెట్రోల్ బంక్‌ల వ్యాపార లావాదేవీలను పరిశీలించినట్లు చెప్పారు. బుట్టాయగూడెం సంత మార్కెట్ సమీపంలోని గోడౌన్ వద్ద చిల్లీ పౌడర్ ప్రోసెస్సింగ్ యూనిట్‌ను ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. రౌతుగూడెం సమీపంలోని పెట్రోల్ బంక్‌ను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. ఏపీ జీసీసీ కార్పొరేషన్ డైరెక్టర్ తెల్లం చిన్నారావు, జీసీసీ జనరల్ మేనేజర్ జె. యూసఫ్, జీసీసీ డీఎం పార్వతీశం, కేఆర్‌పురం జీసీసీ మేనేజర్ భాస్కరరావు, రాజఒమ్మంగి జీసీసీ మేనేజర్ ఎం. విజయలక్ష్మి, ఎంపీటీసీ తెల్లం రమణ పాల్గొన్నారు.

విజయవంతంగా జగనన్న సురక్ష



మాట్లాడుతున్న రమేష్, ఎంపీపీ విజయలక్ష్మి

కామవరపుకోట: మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయలక్ష్మి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మండలంలో 20,971 కుటుంబాలకు లబ్ధి పొందటంతో పాటు 16 గ్రామ సచివాలయాల పరిధిలో 9,206 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశామని ఆమె తెలిపారు. వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కల్యాణ్, చంద్రబాబు తీరును ఖండిస్తూ మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు రాతపూర్వకంగా ఎంపీపీకి మెమోరాండం సమర్పించారు. జెడ్పీటీసీ కడిమి రమేష్, చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, కామవరపుకోట సొసైటీ చైర్మన్ సాయిన కనకరాజు, సర్పంచ్ కరిపోతు అనూష, ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు, రాష్ట్ర ముదిరాజ్ సంఘ డైరెక్టర్ చిక్కుళ్ళ శ్రీను, ఎంపీటీసీలు బొల్లు వెంకట సత్యనారాయణ, పోలిమెట్ల ప్రశాంత్, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే కరిముల్లా, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

చింతలపూడి: మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా మత్స్య సహకార సంఘ సభ్యులకు రాయితీపై మంజూరైన ద్విచక్ర వాహనాలను శుక్రవారం చింతలపూడిలో ఎమ్మెల్యే అందజేశారు. చింతలపూడి, లింగపాలెం మండలాల మత్స్యకారులకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. మత్స్యశాఖ సహాయ ఇన్‌స్పెక్టర్ డి కుమారస్వామి, మండల సహాయకులు ఎ సతీష్, బి మహేష్, సహకార సంఘ సభ్యులు, జిల్లా వైసీపీ కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, పట్టణ వైసీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, గంధం చంటి, ఏఎంసీ డైరెక్టర్లు ఎం ఇమ్మానియేలు, బోడ బాల, ఎం దిలీప్, ఎస్ కాంతారావు, ఎస్ దుర్గారావు,రామరాజు నాయక్, జంగా రామచంద్రారెడ్డి, జగ్గవరపు శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

మణిపూర్ హింస అమానవీయ చర్య

జంగారెడ్డిగూడెం: మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై జరిగిన హింస అమానవీయ చర్య అని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్ముల సురేష్ అన్నారు. మణిపూర్‌లో ఆదివాసీల గిరిజన మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ శుక్రవారం జంగారెడ్డిగూడెం ధర్మన్న స్మారక భవనంలో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వెట్టి సుబ్బన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ధర్ముల సురేష్ మాట్లాడుతూ మణిపూర్‌లో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఓట్ల కోసం మెజార్టీ వర్గాన్ని రెచ్చగొట్టి ఆదివాసీలపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. పి.శ్రీనివాస్, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, పీవోడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షురాలు వెట్టి భారతి, డి.లక్ష్మి, పీవైఎల్ నాయకులు పాల్గొన్నారు.